ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శుక్రవారం, సెప్టెంబరు 5, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## భారత్- సింగపూర్ మధ్య
# సుదృఢ బంధం

**సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరింపజేసుకోవాలని నిర్ణయం**

**ప్రధాని నరేంద్ర మోదీతో సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ భేటీ**

**పలు అవగాహనా ఒప్పందాలపై సంతకాలు**

న్యూఢిల్లీ: సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరింపజేసుకోవాలని భారత్, సింగపూర్ నిర్ణయించుకున్నాయి. ఇందుకోసం ఒక రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించాయి. ప్రస్తుతం ప్రపంచ భౌగోళిక రాజకీయాలు అస్తవ్యస్తంగా మారిన తరుణంలో ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరుదేశాలు తీర్మానించాయి. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ గురువారం ఢిల్లీలో సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సంబంధాలు, ప్రస్తుత పరిణామాలపై విస్తృతంగా చర్చించుకున్నారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. భారత్–సింగపూర్ మధ్య దౌత్యానికి మించిన గొప్ప అనుబంధం ఉన్నట్లు ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్‌తోపాటు ఇతర డిజిటల్ టెక్నాలజీల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు.

**ఉగ్రవాదంపై ఐక్యంగా పోరాడాలి**

మానవాళికి పెనుముప్పుగా మారిన ఉగ్రవాదంపై సింగపూర్‌తో కలిసి పోరాడుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. లారెన్స్ వాంగ్‌తో భేటీ అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు దేశాలు

## 2027 డిసెంబర్ 9న
# ఎస్ఎల్‌బీసీ అంకితం


**సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన .. ఆలోగా శ్రీశైలం ఎడమ గట్టు సొరంగం పూర్తి చేయాలి**

**సొరంగం పనులు ఒక్కరోజు కూడా ఆలస్యం కావొద్దు**

**ఇది నల్లగొండకే కాదు.. యావత్ తెలంగాణకు కీలకమని వెల్లడి.. మంత్రి ఉత్తమ్‌తో కలిసి సమీక్ష**



హైదరాబాద్: శ్రీశైలం ఎడమ గట్టు సొరంగం (ఎస్ఎల్‌బీసీ) పనులు ఒక్కరోజు కూడా ఆగడానికి వీల్లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 డిసెంబర్ 9 నాటికి పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని స్పష్టంచేశారు. ఆ గడువులోగా పనులు పూర్తి చేసేందుకు ప్రతీ మూడు నెలల ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను గ్రీన్ చానెల్ ద్వారా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గురువారం తన నివాసంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అధికారులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ టన్నెల్ పూర్తవడం ఫ్లోరోసిస్ బాధిత జిల్లా అయిన నల్లగొండకు మాత్రమే కాకుండా తెలంగాణకు కీలకమని రేవంత్ చెప్పారు. గ్రావిటీ ద్వారా నీటిని ఇవ్వడానికి వీలున్న ఈ టన్నెల్ పనులు చాలా కాలంగా పెండింగ్‌లో పడటం వల్ల ఇబ్బందులు వచ్చాయన్నారు. ప్రణాళిక ప్రకారం అత్యంత నైపుణ్యంతో సొరంగం తవ్వకాల పనులు చేపట్టాలని సూచించారు. గతంలో జరిగిన తప్పులు, లోటుపాట్లు పునరావృతం కాకుండా పకడ్బందీగా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అనుభవం ఉన్న ఆర్మీ అధికారుల సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఎస్ఎల్‌బీసీ ఏళ్లకేళ్లుగా తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్న కలల ప్రాజెక్ట్ అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. భవిష్యత్‌లో దేశ విదేశాల్లో చేపట్టే టన్నెల్ ప్రాజెక్టులకు ఆదర్శంగా ఉండేలా దీని నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఇదొక కేస్



## ప్రసూతి సెలవులు 'ఇద్దరి'కే పరిమితమా? వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



## రేవంత్ రెడ్డి కాళ్లను హరీష్ రావు మొక్కారనడం బాధ కలిగించింది ::: పద్మా దేవేందర్‌రెడ్డి



## యుద్ధం ఆగాలంటే భారత్‌పై టారిఫ్‌ల మోత తప్పదు!

పలు దేశాలపై టారిఫ్‌లు అమల్లో లేకపోతే అమెరికా ఆర్థికవినాశనం తప్పదు

యూఎస్ సుప్రీంకోర్టునే పరోక్షంగా బెదిరించిన అమెరికా ప్రభుత్వం

ప్రతిష్టంబన వీడేలా కేసును త్వరగా తేల్చాలని డిమాండ్



## యూఏఈ పెట్టుబడులకు తెలంగాణే బెస్ట్

'గ్లోబల్ డిజిటల్' లక్ష్యంలో పాలుపంచుకోండి

'ఏఐ' ఆర్ అండ్ డీ సెంటర్‌ను ఏర్పాటు చేయండి

డీప్-టెక్, ఏఐ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టండి

యూఏఈని ఆహ్వానించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

## వరద సాయం 16,732 కోట్లివ్వండి

తెలంగాణలో వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5018.72 కోట్ల నష్టం

గతేడాది రూ.11,713 కోట్ల నష్టానికీ సాయం అందలేదు

గత, ప్రస్తుత సాయం కింద 16,732 కోట్లు అందించండి

కేంద్రమంత్రి అమిత్ షాకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మల విజ్ఞప్తి





## 'మన గ్రోమో ర్' సెంటర్‌పై రైతులు రాళ్లతో దాడి







# వరుసగా ఐదవ ఏడాది వేలంలో లడ్డు దక్కించుకున్న చింతలపాటి శ్రీనివాస్

## వేలంలో 67 వేల రూపాయల ధర పలికిన సాయి నగర్ రోడ్డు నెం 8, లడ్డు

## వచ్చే ఏడాది భగవంతుడు సహకరిస్తే వినాయక చతుర్దశి వేడుకల ఖర్చులను భరిస్తా.. సాయి నగర్ వాసి చింతలపాటి శ్రీనివాస్

హైదరాబాద్, వార్త మిర్రర్ : హైదరాబాద్ నాగోల్ సాయినగర్ రోడ్ నెం 8లో గత పదిహేను సంవత్సరాలుగా గణేష్ చతుర్థి వేడుకలను నిర్వహిస్తున్నట్టుగానే, ఈసారి కూడా జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గణపతి మండపాన్ని ఏర్పాటు చేసి అత్యంత భక్తి శ్రద్ధలతో జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా పూజలను నిర్వహించారు. చివరి రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి , 1000 మంది భక్తులకు అన్నదానం చేశారు. తుమ్మల జగదీష్ బాబు కుటుంబ సభ్యులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం నిర్వహించిన స్వామి వారి లడ్డు వేలంలో అందరికంటే అత్యధికంగా 67 వేలకు చింతలపాటి శ్రీనివాస్ కుటుంబం పాడి వరుసగా అయిదో సంవత్సరం లడ్డు ప్రసాదాన్ని దక్కించుకోవడం విశేషం. మిగిలిన రెండు లడ్డూలను సంతోష్ మరియు తుమ్మల జగదీష్ బాబు కుటుంబాలు వేలంపాటలో గెలుచుకున్నారు .ఈ సందర్భంలో లడ్డూ విజేత చింతలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా గణేష్ మండపం నిర్వహిస్తున్న కమిటీ యువకులకు తన ధన్యవాదాలు తెలియచేస్తూ ప్రతి సంవత్సరం మా వినాయకుని ఆశీస్సులతో తన కుటుంబం అభివృద్ధి చెందుతోందని, ప్రతి సంవత్సరం మేము కోరినవి మాకు ఆ గణేశుడు అందిస్తున్నాడని తెలిపారు. భగవంతుని ఆశీస్సులు ఉంటే వచ్చే సంవత్సరంలో జరిగే గణేష్ ఉత్సవాలకు ఖర్చు మొత్తం భరిస్తానని తెలిపారు. భగంతుడుని నమ్ముకుంటే అన్ని బాధలు తీరుతాయని శ్రీనివాస్ తెలిపారు. రేపు వినాయకుని నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక కళాకారుల బృందంతో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి అని జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.







# యుద్ధం ఆగాలంటే భారత్‌పై టారిఫ్‌ల మోత తప్పదు!

**పలు దేశాలపై టారిఫ్‌లు అమల్లో లేకపోతే అమెరికా ఆర్థికవినాశనం తప్పదు**

**యూఎస్ సుప్రీంకోర్టునే పరోక్షంగా బెదిరించిన అమెరికా ప్రభుత్వం**

**ప్రతిష్ఠంబన వీడేలా కేసును త్వరగా తేల్చాలని డిమాండ్**



వాషింగ్టన్: టారిఫ్‌ల బూచి చూపి పలు దేశాలను భయపెడుతున్న ట్రంప్ సర్కార్ చివరకు యూఎస్ సుప్రీంకోర్టును సైతం టారిఫ్‌లు తగ్గిస్తే అమెరికా వాణిజ్యలోటు సంక్షోభంలో కూరుకుపోతుందని భయపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టింది. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనే జరగాలంటే భారత్‌పై టారిఫ్‌ల మోత మోగాల్సిందేనని ట్రంప్ ప్రభుత్వం గురువారం అమెరికా సుప్రీంకోర్టులో వితండవాదానికి దిగింది. భారత్‌సహా ఇతర దేశాలపై అధిక టారిఫ్‌ల భారం మోపకపోతే ఆర్థికలోటు సుడిగుండంలో అమెరికా చిక్కుకోక తప్పదని ట్రంప్ సర్కార్ అనవసరంగా ఆందోళన వ్యక్తంచేసింది. అప్పీళ్ల కోర్టులో తమకు వ్యతిరేకంగా ఉత్తర్వులు రావడంతో ఇతర దేశాలతో టారిఫ్‌ల చర్చల్లో ప్రతిష్ఠంబన నెలకొందని, అందుకే కేసును వీలైనంత త్వరగా తేల్చాలని యూఎస్ సుప్రీంకోర్టులో గురువారం డిమాండ్‌చేసింది. ఈ మేరకే ఏకంగా 251 పేజీల అఫిడవిట్‌ను కోర్టుకు ట్రంప్ సర్కార్ సమర్పించింది. "ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణకు దిగడంతో ప్రత్యక్షంగా అమెరికాలో జాతీయ అత్యయిక పరిస్థితి ఏర్పడింది. దీనిని పరిష్కరించేందుకే భారత్‌పై టారిఫ్‌ల మోత మోగించాల్సి వచ్చింది. ఇందుకోసం అధ్యక్షుడు తన '1977 అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం'ను ప్రయోగించారు. అధిక టారిఫ్‌లతో భారత్‌పై ఆర్థికపరంగా ఒత్తిడి తెస్తేనే భారత్ మరో గత్యంతరంలేక చివరకు రష్యా యుద్ధవిరామం చేసేలా ఒప్పించగల్గుతుంది. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు, అమెరికా ఆర్థికవ్యవస్థ పటిష్టతకు భారత్‌పై 50 శాతం టారిఫ్ అవశ్యం"అని ట్రంప్ ప్రభుత్వం వాదించింది. "టారిఫ్‌ల విధింపును కోర్టులు అడ్డుకుంటే, అన్ని దేశాలపై టారిఫ్‌లు విధించే అసాధారణ అధికారం అధ్యక్షుడికి లేదని మీరు తేలిస్తే వాణిజ్యలోటు కష్టాల నుంచి అమెరికా బయటపడటం చాలా కష్టమవుతుంది. చివరకు అమెరికా ఆర్థికవినాశనం సంభవిస్తుంది"అంటూ తమకు వ్యతిరేక తీర్పు రావొద్దనే ధోరణిలో ఏకంగా యూఎస్ సుప్రీంకోర్టునే భయపెట్టేలా ట్రంప్ సర్కార్ దుస్సాహసానికి ఒడిగట్టింది.

### ఆరు కీలక దేశాలు దారికొచ్చాయి

"టారిఫ్‌ల కొరడా ఝుళిపించడంతో ప్రపంచంలోనే ఆరు ప్రధాన ఆర్థికవ్యవస్థలు(దేశాలు) మా దారికొచ్చాయి. అమెరికాతో 27 సభ్యదేశాలున్న ఐరోపా సమాఖ్యసైతం టారిఫ్‌ల ఒప్పందంచేసుకుంది. ఈ ఒప్పందం అమెరికాకు భారీగా మేలు చేకూర్చేదే. దీంతోపాటు 2 ట్రిలియన్ డాలర్ల కొనుగోళ్లు, అమెరికా ఆర్థిక వ్యవస్థలోకి భారీ పెట్టుబడులు సాధ్యంకానున్నాయి. ఆయా దేశాలపై మేం విధించే టారిఫ్‌లు అనేవి అమెరికా మరింతగా 1.2 ట్రిలియన్ డాలర్ల వార్షిక వాణిజ్యలోటు అగాధంలో పడకుండా కాపాడే రక్షారేకులు. టారిఫ్‌లు విధించే అధికారం అధ్యక్షుడికి ఉండదన్న 'అప్పీల్స్ ఫర్ ది ఫెడరల్ సర్క్యూట్ కోర్టు'అభిప్రాయాన్ని పట్టించుకోకండి. ఇతర దేశాలపై అధిక టారిఫ్‌లు మోపితేనే అమెరికా సంపన్న దేశంగా కొనసాగుతుంది. లేదంటే పేదదేశంగా పతనమవుతుంది. ట్రంప్ అధికారంలోకి రాకమునుపు అమెరికా ఆర్థిక వ్యవస్థ స్తబ్దుగా ఉండిపోయింది. ఇప్పుడు అధిక టారిఫ్‌లతో బిలియన్ల కొద్దీ డబ్బు వచ్చిపడుతోంది. ఇప్పుడు అమెరికా మళ్లీ బలపడుతోంది. ఆర్థికంగా పటిష్టమవుతూ విశ్వవ్యాప్తంగా గౌరవమర్యాదలను పొందుతోంది"అని ట్రంప్ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ డి. జాన్ సాయెర్ వాదించారు. నవంబర్‌లోపు కేసులో వాదోపవాదనలను ముగించి తీర్పు చెప్పాలని కోర్టును సాయెర్ కోరారు.



# ప్రసూతి సెలవులు 'ఇద్దరి'కే పరిమితమా?

## వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలో మహిళలకు ప్రసూతి సెలవులు ఇద్దరు బిడ్డలకే పరిమితమా.. వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం నుంచి వివరాలు తెలుసుకుని తమ ముందు ఉంచాలని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశిస్తూ తదుపరి విచారణ ఈనెల 16కు వాయిదా వేసింది. ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలున్న మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవుపై ఉన్న పరిమితిని సవాలుచేస్తూ రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ రాజీవ్‌గాంధీ నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి.శ్వేత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2010, మే 4 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 152ను సవాల్ చేశారు. ఈ జీవో ప్రకారం 180 రోజుల చొప్పున ప్రసూతి సెలవులకు అనుమతి ఉంటుందని.. అయితే ఇద్దరు పిల్లలకే పరిమితమని పేర్కొన్నారు. పరిమితిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున జీపీ ఎస్.సుమన్ విచారణకు హాజరై.. ప్రభుత్వం నుంచి సూచనలు పొందేందుకు సమయం కావాలని కోరారు. దీంతో ధర్మాసనం తదుపరి విచారణ వాయిదా వేసింది.





## శ్రీ గణేష్ గల్లి అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.....

మాదాపూర్ వార్త మిర్రర్ మిర్రర్ : మాదాపూర్ డివిజన్ పరిదిలో లో నీ గుట్టల బేగంపేట్ లో నీ శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రనిధులు స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు.ముఖ్య అతిథిగా శేర్లింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శ్రీ గణేష యూత్ అసోసియేషన్ ప్రతి ఒక్కరూ దైవచింతను అలవర్చుకోవాలి ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గణనాథుడికి ప్రత్యేక పూజలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ పరిదిలో లో నీ గుట్టల బేగంపేట్ లో నీ శ్రీ గల్లీ కా గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రనిధులు స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు.ముఖ్య అతిథిగా శేర్లింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్, మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ నాగేష్ నాయక్ తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గల్లీకా గణేష్ యూత్ అసోసియేషన్ ప్రతి ఒక్కరూ దైవచింతను అలవర్చుకోవాలి ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గల్లి కా గణేష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గణేష్ గల్లి అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.....

మాదాపూర్ వార్త మిర్రర్ మిర్రర్ : మాదాపూర్ డివిజన్ పరిదిలో లో నీ గుట్టల బేగంపేట్ లో నీ శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రనిధులు స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు.ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, బిక్షపతి ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శ్రీ గణేష యూత్ అసోసియేషన్ ప్రతి ఒక్కరూ దైవచింతను అలవర్చుకోవాలి ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గణేష్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు పాల్గొన్న మారబోయిన రవి యాదవ్...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గోపినగర్ లో పలు గణేష్ మండపాలకి లచ్చగొని శ్రీకాంత్ యాదవ్ మరియు రమేష్ పిలుపు మేరకు ముఖ్య అతిథిగా మారబోయిన రవి యాదవ్ విచ్చేశారు. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవం అంటేనే కుల మత బేధాలు లేకుండా చిన్న పెద్దా అని తేడా లేకుండా అందరూ కలిసి చేసుకునే పండగనే ఈ గణేష్ ఉత్సవం. ఏ మంచి పని మొదలుపెట్టిన ముందుగా పూజ ఇచ్చేది గణనాథునికే అని చెప్పకు వచ్చారు. భారతదేశంలోని ప్రజలు అంతా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో అందరూ బాగుండాలని బొజ్జ గణపయ్యకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన ప్రసాదంలో మారబోయిన రవి యాదవ్ పాలుగోన్ని దగ్గరుండి వంట మార్పు అన్నీ చూసుకొని తన చేతులతోనే వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్,శ్రీశైలం యాదవ్,గంగాధర్ గౌడ్,ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, సాయి నందన్ ముదిరాజ్,పవన్,స్వామినాథ్,శంకర్,రమేష్,మూర్గేష్,రఘు, కుమార్, శ్రీకాంత్, శ్రీను, సాయి, పునీత, ఏశ్వంత్, పవన్, హర్ష, సాయి కిరణ్, దివ్య, పద్మ, జ్యోతి,భాగ్య, లలిత గోపి నగర్ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# అవంతిపురంలో అనిమల్ బర్త్ సెంటర్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ , సెప్టెంబర్ 4:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో నర్సింగ్ కాలేజ్ మంజూరు చేశామని కలెక్టర్ చెప్పడం హర్షనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ శివారులో యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్ కుఎమ్మెల్యే బిఎల్ఆర్, కె.శంకర్ నాయక్, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్,మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.అనంతరం మొక్కలు నాటారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో కోతుల బెరదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పట్టణంలో వీధి కుక్కల వలన కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని నియంత్రించేందుకు ఏబీసీ సెంటర్ ప్రారంభిస్తునట్టు, ఇందుకు రెండేక్రాల్లో నిర్మాణానికి కలెక్టర్ రూ. 30లక్షలు, మున్సిపాలిటీ రూ. 30లక్షలు తెలిపారు. యూరియా సక్రమంగా అందించేలా కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారని అందరికి అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. గ్రామాల్లో కుక్కలపై దృష్టి సారించాలని నియంత్రించాలని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. కుక్కల కాటుకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పిఇటి, పిహెచ్సి ఎఆర్వి వాక్సిన్ అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ త్రిపాఠీ అన్నారు. కుక్కల సంతానం భారీగా పెరుగుతుందని అందుకే నియంత్రణ అవసరమన్నారు. ఎబిసి ని స్వచ్ఛంద



సంస్థ నిర్వహిస్తుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవీ రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ఎడిఎహెచ్ డాక్టర్ జె.వెంకట్ రెడ్డి, శంకర్ రావు, ఎంపీడిఓ ఎం. శేషగిరిశర్మ, మున్సిపల్ డిఇఇ వెంకన్న, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణం

**ఎరువుల కోసం రైతుల పడరాని పాట్లు**

**తక్షణమే యూరియా కొరత తీర్చాలి**

**గంటల తరబడి క్యూలోని రైతులతో మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 4:-( వార్త మిర్రర్)రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రాన్ని సందర్శించి రైతుల పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత యూరియా అవసరముంది, ఇప్పటి వరకు ఎంత వచ్చింది. ఇంకా ఎంత రావాల్సిందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసర యూరియా తెప్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముందుగా ప్రణాళిక వేసుకోకపోవడం, ఆ మేరకు యూరియాను తెప్పించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్రం బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు యూరియా కేటాయింపు తగ్గించి రైతులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఆయకట్టులో వరి నాట్లు వేసుకుని నెలరోజులు దాటిందని ఇప్పటివరకు రెండుసార్లు యూరియా చల్లాల్సి ఉన్న ఒక్కసారి కూడా చల్లలేదన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, దాని ఫలితంగా దిగుబడులు తగ్గే అవకాశం ఉందన్నారు. యూరియా కోసం రైతులు పగలు రాత్రి అని తేడా లేకుండా సొసైటీల వద్ద అన్నం నీళ్లు మానేసి రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని కొందరు అనారోగ్యాల



పాలై స్పృహ తప్పి పడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నాటు వేసే నాటి నుండి పంట అమ్ముకున్నంత వరకు పోరాటాలు చేయవలసిన అవసరం ఏర్పడిందన్నారు. రైతు ప్రభుత్వాలని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు కష్టాలు పడుతున్న పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. తక్షణమే అవసరమైన యూరియాను తెప్పించి రైతులకు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, రైతు సంఘం నాయకులు నాగేశ్వరరావునాయక్ పాల్గొన్నారు.



## ఘనంగా గణేశుడి నవరాత్రి వేడుకలు..

## ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి డివిజన్ లోని పలు వినాయక మండపాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించిన అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాలను కార్పొరేటర్ ప్రారంభించారు.



## గణనాథుడికి అథ్లెట్ నందిని ప్రత్యేక పూజలు

కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్ 04:గణేష్ నవరాత్రి ఉత్సవాలు కాప్రా,ఏఎస్ రావు నగర్ డివిజన్ లో అంగ రంగ వైభవంగా కొనసాగుతున్నాయి.కాప్రా డివిజన్ చంద్రపురి కాలనీలో నివాసముంటున్న భారత క్రీడాకారిణి నందిని అగసర తన నివాసం సమీపంలో ఏర్పాటు చేసిన గణనాధునికి గురువారం కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష రెడ్డి మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో క్రీడల్లో నందిని అగసర మరింత రాణిస్తూ మరిన్ని పథకాలు కైవసం చేసుకుంటూ ప్రపంచ స్థాయిలో భారత్ పేరును నిలబెట్టాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,స్థానిక నాయకులు సుశీల్ కుమార్,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బజరంగ్ యూత్ గణనాథుని సందర్శించిన ప్రముఖులు

కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్ 04:భజరంగ్ యూత్ అసోసిషన్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ సమీపంలో ఏర్పాటు గణనాధుడు వద్ద సినీ హీరో మంచు మనోజ్ మౌనిక రెడ్డి దంపతులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు, ఎమ్మెల్సీ ఎం.కొమురయ్య,మాజీ ఎమ్మెల్సీ కే. జనార్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పి.శరత్ చంద్ర చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## సెవెన్ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్దా ఘనంగా అన్నదాన వితరణ కార్యక్రమం

ఎల్బీనగర్, 4 సెప్టెంబర్:గణేష్ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో విఘ్నేశ్వరుడి పూజా కార్యక్రమంలో కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద అలంకరణలు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం మండపం ఆవరణంలో పెద్ద ఎత్తున అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విగ్నేశ్వరుని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సంక్షేమ సంఘం అధ్యక్షులు, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కత్తుల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవ కార్యక్రమంలో కిషోర్, శేఖర్ గౌడ్, మధు, శోభన్, ప్రవీణ్, అజయ్, రామ్మోహన్,వెంకటేష్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ రక్షక సేవ పురస్కారాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 4



ప్రజా చైతన్య వేదిక అధ్వర్యంలో నిర్వహించనున్న మండల స్థాయి పర్యావరణ రక్షక్ సేవ అవార్డులు అందజేయనున్నాము. అందుకుగాను జగిత్యాల జిల్లా రాయికల్ మండల వ్యాప్తంగా మట్టి గణపతి విగ్రహాలు ప్రతిష్టించిన యువజన, కుల సంఘాలకు పర్యావరణ రక్షక్ సేవా అవార్డులు అందజేయనున్నట్లు మరియు వివిధ ప్రకృతి రక్షణ, ప్లాస్టిక్ నివారణకు కృషి చేస్తున్న సామజిక సేవకులను కూడ ఇట్టి అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు అని వివరాలను వాట్స్ అప్ ద్వార 9849909634 నెంబర్ కు పంపించగలరని రాయికల్ ప్రజా చైతన్య వేదిక అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ ఒక ప్రకటన తెలిపారు.



## కార్మికుల ఆరోగ్య పరిరక్షణకే వైద్య శిబిరం ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 4:- (వార్త మిర్రర్) మునిసిపల్ కార్మికుల ముఖ్యంగా పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకే వైద్య శిబిరమని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మునిసిపల్ కార్యాలయం ఆవరణలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు చేస్తున్న సేవలకు ఆరోగ్య పరిరక్షణ బాధ్యత ఉండటంతో శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవాలని ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద కుటుంబ పెద్ద మరణించినట్లయితే జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి ఒకేసారి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించే విధంగా ఈ పథకం తీసుకురావడం జరిగిందని, జిల్లాలో 2017 ఏప్రిల్ 1 నుండి కుటుంబ పెద్ద మగ లేదా ఆడ ఎవరు మరణించినా మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు, అవసర పత్రాలన్నింటిని గతంతో పోలిస్తే లక్షన్నరకుపైగా జనాభా చేరుకుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని పెరిగిన జనాభాకు అనుగుణంగా మున్సిపల్ సిబ్బందిని పెంచాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలోజిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ప్రత్యేక అధికారి ఎం.నారాయణ్ అమిత్, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 4

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ముందుగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ జే తిరుపతి రావు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల సమర్పించి కొబ్బరికాయ కొట్టడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ జె వేణుగోపాలరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎల్లప్పుడు ఉపాధ్యాయులు చెప్పిన మాటలు వినాలి ఉపాధ్యాయులను గౌరవించాలని తెలియజేశారు. సమాజంలో ఉన్న అన్ని వృత్తుల వారిని తయారు చేసేది ఉపాధ్యాయుడేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ గొప్పతనం వివరించే పాటల మీద నృత్యాలు ,గేయం పాడుతూ అందరిని అలరించారు. అనంతరం విద్యార్థులు వివిధ భాషలలో ఉపాధ్యాయ దినోత్సవం గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి పాఠశాల డైరెక్టర్ను, ప్రిన్సిపల్ ను సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులు వారి వారి తరగతి ఆచార్యులకు పుష్పగుచ్చం, శాలువా స్వీటు, బహుమతి అందజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 4

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాలు ముక్కాల మోహన్ రెడ్డి, వేముల మధు, వేమూగంటి గిరిధర్, అంతడుపుల గంగారాజం, రాపర్తి నర్సయ్య, సిద్దె గంగారాజం, కొండూరి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య రామరథానికి గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో ఘన స్వాగతం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 4

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గురువారం రోజున అయోధ్య నుండి వచ్చిన రామరథం ను గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మహిళలు మంగళ హారతులతో స్వాగతం తెలుపుతూ గ్రామ పురవీధుల గుండా అందరికీ దర్శన భాగ్యం కలిగించారు.. పండితులు అయోధ్య రాముని అక్షింతల తో అందరికీ ఆశీర్వాదము చేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి అధ్యక్షులు నల్ల గంగారెడ్డి, నాయకులు కాటిపల్లి గంగారెడ్డి, సామల వేణు, ఉత్కం రాధా సాయగౌడ్, కొల్లూరు వేణు, డాక్టర్ రఘునాథ్, రొట్టె శ్రీధర్, సురకంటి నాగిరెడ్డి, కనపర్తి శ్రీనివాస్, నేరెళ్ల లక్ష్మయ్య, కటిక రాజేశం, కాట్లే రాజారెడ్డి, సుంకి సాల సత్తయ్య, చౌడారపు కిరణ్, అనుపురం లింబాద్రిగౌడ్, మహిళలు బద్దం సుజాత, మౌనిక, అనూష, కుంట సుజాత, భక్తులు తదితరులు పాల్గొన్నారు..



## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన మహా గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన

### స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ నవరాత్రి ఉత్సవంలో భాగంగా మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, హనుమాన్ యూత్ సభ్యులు నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత దైవభక్తితో సేవా భావాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పల్లె ఆనంద్, రాపర్తి ప్రదీప్ గౌడ్, శ్రీశైలం, పల్లె సురేష్, దూసరి వెంకటేష్ గౌడ్, వీరమల్ల వెంకటేష్ గౌడ్, మారగోని శంకర్ గౌడ్, హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు గ్రామ ప్రజలు కాలనీ సభ్యులు పాల్గొన్నారు

# ముత్తిరెడ్డిగూడెంలో ప్రభుత్వ భూమిని, అనాజిపురంలో ఏటి కాలువను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### భువనగిరి మండల తహసీల్దార్ అంజిరెడ్డికి వినతి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని సర్వే నెంబరు 259 లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పొలం చేసుకుంటున్నా వారి పైన, అనాజిపురం గ్రామంలోని ఏటి కాలువను ఆక్రమించుకున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో అక్రమాన్నికి గురైన ప్రభుత్వ భూమిని, అనాజిపురం గ్రామంలోని ఏటి కాలువను పరిశీలన చేసిన అనంతరం భువనగిరి మండల తహశీల్దార్ అంజిరెడ్డి గారికి ప్రభుత్వ భూమిని, ఏటి కాలువను పరిరక్షించాలని, అక్రమ దారుల పైన చర్యలు తీసుకోవాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని సర్వే నెంబరు 259 లోని ప్రభుత్వ భూమి గ్రామంలోని రైతులకు, వృత్తిదారులకు పశువుల, గొర్ల, మేకల మేతకు ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామంలోని మబ్బురాల గుట్ట దగ్గర ప్రభుత్వ భూమిని ఆనుకొని ఉన్న పట్టా భూమిని ఒకతను కొనుగోలు చేసి ఆ భూమితో పాటు ప్రభుత్వ భూమిని కూడా తవ్వి పొలాలను అచ్చు కడుతున్నాడని, హద్దురాలను కూడా తొలగించారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి ప్రభుత్వ భూమికి హద్దురాళ్ళు నిర్ణయించి, అక్రమ దారులపై చర్య తీసుకుని ప్రభుత్వ భూమిని రక్షించాలని డిమాండ్ చేశారు.అనాజిపురం గ్రామంలో మొద్గుంపల్లి పాతకత్వ నుండి అనాజిపురం భోజకుంట మరియు నందనము చెరువులోకి నీళ్లు రావడానికి ఉన్న ఏటి కాలువను కొంతమంది ఆక్రమించుకొని కాలువని పూడ్చినారని అన్నారు. మరోవైపు నక్ష బాటలో కాలువ తూము నుండి రైతు పంట పొలాలకు నీళ్లు దగ్గర బోరు వేసి రైతులు తమ పొలాలకు పోకుండా ఇబ్బందుల పాలు చేస్తున్న పరిస్థితి ఉన్నదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఆ కాలువను పరిశీలన చేసి ఆక్రమ దారుల నుంచి కాల్వ భూమిని తీసుకొని కాలువను వెడల్పు చేసి కాలువ ద్వారా సాగు నీళ్లను అందించాలని, అక్రమంగా వేసిన బోరును పూడ్చాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, మండల నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, అనాజిపురం శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్,ముత్తిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ ,రెండు గ్రామాలకు సంబంధించిన సిపిఎం నాయకులు, రైతులు కడారి కృష్ణ ,ఎండి జహంగీర్, ఏదునూరి చంద్రయ్య, నీలం బిక్షపతి, గంగదారి వెంకటేష్, కొండ మహేష్, మెరుగు స్వామి, ఎలగల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

## భారతీయ కిసాన్ సంఘ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పైడి విట్టల్ రెడ్డి అరెస్టు బాధకారం

### రైతులకు నిస్వార్ధ సేవ చేస్తున్నది బారతీయ కిసాన్ సంఘ్ మాత్రమే

### భారతీయ కిసాన్ సంఘ్, జగిత్యాల అధ్యక్షులు కాసారం భూమరెడ్డి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 4

గురువారం రోజు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను కలవడానికి సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లా పర్యటన కు వస్తున్న సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పైడి విట్టల్ రెడ్డి ని అరెస్టు చేయడం ప్రభుత్వానికి సరి అయినది కాదు. భారతీయ కిసాన్ సంఘ్ ఎల్లప్పుడూ శాంతియుతంగా ఎల్లవేళలా ప్రభుత్వం మాదిరి కంటే ఎక్కువగా రైతుల యొక్క యోగక్షేమాలు తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించే సంఘము ఒకటి ఉందంటే అది అది భారతీయ కిసాన్ సంఘ్ మాత్రమే. నిస్వార్ధమైనటువంటి సేవ చేస్తున్న బారతీయ కిసాన్ సంఘ్ సభ్యులను అరెస్టు చేయడం ప్రభుత్వానికి సరి అయినది కాదు. ఇట్టి చర్యను తెలంగాణ భారతీయ కిసాన్ సంఘము ముక్త కంఠంతో ఖండిస్తున్నది. ప్రభుత్వం ప్రజలకు, రైతులకు జరుగుతున్న నష్టాలను తెలుసుకొని నష్టపోయిన వారికి పంట నష్టపరిహారం పూర్తిగా ఇవ్వాలి అని భారతీయ కిసాన్ సంఘ్, జగిత్యాల అధ్యక్షులు మరియు జిల్లా కిసాన్ సంగ్ సభ్యులు రైతులు డిమాండ్ చేస్తున్నాము. అలాగే పైడి విట్టల్ రెడ్డి ని తక్షణమే విడుదల చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని భారతీయ కిసాన్ సంఘ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారం భూమరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## భక్తుల కోలాహలం మధ్య వివేకానంద యువ కేంద్ర నెలకొల్పిన గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర

### అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న రాపర్తి సురేష్ గౌడ్ - ఎస్ ఐ జగన్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వివేకానంద యువ కేంద్ర ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ -స్థానిక ఎస్సై జగన్ పాల్గొన్నారు. అనంతరం మహాగణపతి నిమజ్జన యాత్రలో భాగంగా విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని నిమజ్జన కోసం ఏర్పాటుచేసిన వాహనాని అలంకరించి స్వామివారిని నారాయణపూర్ పురవీధుల గుండా యువత ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యువ కేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్, గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## కిష్టంపేట లోని వినాయకునికి 56 రకాల నైవేద్యాలు (భోగాలు)

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 4

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలోని యంగ్ స్టార్ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి మరియు పద్మశాలి సేవా సంఘం వారిచే మార్కండేయ మందిరం లో ఏర్పాటు చేసిన వినాయకులకు మహిళలచే 56 రకాల నైవేద్యాలు (భోగాలు) ఆర్చకులు నరేష్ చే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ సభ్యులు, పద్మశాలి యువజన సంఘం సభ్యులు, మహిళలు, గ్రామ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా సామల యాదయ్య



ప్రత్యేక ప్రతినిధి సెప్టెంబర్ 04 ( వార్త మిర్రర్ ):

ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గట్టుప్పల పట్టణ గ్రామశాఖ నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా సామల యాదయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు దండు యాదగిరి రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం నామని బుచ్చయ్య దోర్నాల అంజయ్య మోదుగు నాగిరెడ్డి భీమ గాని మల్లేష్ మోదుగు బాల్రెడ్డి పగిళ్ల యాదయ్య పగిళ్ల శంకరయ్య నర్సిరెడ్డి చెరుపల్లి ఆంజనేయులు పెదగాని నరేందర్ మహమ్మద్ అబ్బాస్ పగిళ్ల ఆది ఎడం వెంకటేశం మహమ్మద్ నయీమ్ పున్న శివ మొహమ్మద యూసుఫ్ అద్దంకి రమేష్ మొహమ్మద్ రఫీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దేశ భవిష్యత్ ను తీర్చిదిద్దే గురువులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

శూన్యాన్ని తొలగించి జ్ఞానమును ప్రసాదించే దేవ దూత గురువు చీకట్లును పారద్రోలి వెలుగులు పంచే దివ్వె గురువు రాయి లాంటి మనుషులను అందమైన శిల్పాలుగా చెక్కే శిల్పి గురువు జీవితానికి గమ్యాన్ని మార్గనిర్దేశం చేసే మహర్షి గురువు మాతృ దేవోభవ,పితృ దేవో భవ , ఆచార్య దేవో భవ గురు పూజోత్సవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు సామాజికవేత్త బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశ ఆస్తిని ,తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ ను తీర్చిదిద్దే గురుతర బాధ్యత గల వృత్తి తెలంగాణ లో విద్యను అందించే గురువులు అందరూ భవిష్యత్ లో తెలంగాణ ను దేశంలోనే అగ్రగామి గా నిలబడే విధంగా శ్రమించాలని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మీ అందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు మీరంటే అపారమైన గౌరవం తల్లిదండ్రులకు ఉంది గౌరవ ప్రదమైన వృత్తిలో ఉన్న మీ అందరికీ గురు పూజోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## కురుమ సంఘం భవనం శంకుస్థాపన

ప్రత్యేక ప్రతినిధి సెప్టెంబర్ 04 ( వార్త మిర్రర్ ):గట్టుపల్ మండల కేంద్రంలో కురుమ సంఘం భవనానికి బ్యాలెన్స్ వర్క్ ఎస్ డి ఎఫ్అదనపు నిధులుచే ఈరోజు శంకుస్థాపన చేసి ప్రారంభించడం జరిగింది ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిసారథ్యంలో ఐదు లక్షలు విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు దండు యాదగిరి రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నామని జగన్నాథం గ్రామ శాఖ అధ్యక్షులు సామల యాదయ్య నామని బుచ్చయ్య భీమ గాని మల్లేశం పగిళ్ల యాదయ్య పగిళ్ల శంకరయ్య మహమ్మద్ అబ్బాస్ మొహమ్మద్ నయీమ్ చెరుపల్లి సత్తయ్య బండారి అంజయ్య కొమిర శీను వావిళ్ళ యాదయ్య కురుమ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

ఎస్ఐ జగన్ సంస్థాన్ సెప్టెంబర్ 04( వార్త మిర్రర్ ): నారాయణపూర%శీ% మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుమ్మరి వాడ, వివేకానంద యువ కేంద్ర, హనుమాన్ యూత్, కింగ్ స్టార్ యూత్ ల వద్ద నెలకొల్పిన గణనాథుల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి,స్థానిక ఎస్సై జగన్ పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యువకేంద్రం, హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు, కుమ్మరి వాడ కమిటీ సభ్యులు, కింగ్ స్టార్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





# భక్తుల కోలాహలం మధ్య వివేకానంద యువ కేంద్ర నెలకొల్పిన గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర

## అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న రాపర్తి సురేష్ గౌడ్, ఎస్ ఐ జగన్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వివేకానంద యువ కేంద్ర ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ -స్థానిక ఎస్సై జగన్ పాల్గొన్నారు. అనంతరం మహాగణపతి నిమజ్జన యాత్రలో భాగంగా విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని నిమజ్జన కోసం ఏర్పాటుచేసిన వాహనాని అలంకరించి స్వామివారిని నారాయణపూర్ పురవీధుల గుండా యువత ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యువ కేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్, గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# లింగమంతుల దేవాలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్





చందంపేట సెప్టెంబర్ 04 వార్త మిర్రర్ చందంపేట మండలం పాత తెల్దేవరపల్లి గ్రామంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అంగన్వాడి భవన నిర్మాణ, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించి గ్రామంలోని ఇటీవల నూతనంగానిర్మించిన లింగమయ్య దేవాలయంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పల్లె దవాఖాన ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చందంపేట మండలంలోని అన్ని గ్రామల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మిస్తున్నట్లు తెలిపారు. త్వరితగతిన నిర్మాణ పనులు ప్రారంభించి అందుబాటులోకి తీసుకరావాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో వైద్య రంగానికి సీఎం రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు మెడమోని మల్లేష్ యాదవ్,నోముల రాములు, ముక్క మాల లక్ష్మయ్య తులా అంజయ్య మేడారం వెంకటయ్య బొడ్డు లింగయ్య చెవ్వ నారయణ మేడారం రాములు నక్క ఆంజనేయులు బొడ్డు లింగయ్య గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 04

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని చందన పాఠశాలలో గురుపూజోత్సవం సందర్భంగా, గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి, అనంతరం విద్యార్థినీ విద్యార్థుల చేత గురువులందరికీ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వరు రామేశ్వరి మాట్లాడుతూ గురువంటే జ్ఞానం అని అంధకార చీకటిని పారదోలి జ్ఞానం అనే వెలుగును ప్రసాదించే మార్గదర్శిని సమసమాజ నిర్మాతలు ఉపాధ్యాయుల నీ పలకచేత బట్టి బుడిబుడి అడుగులతో బడి బాట పట్టిన బుడతలకు విద్యాబుద్ధులు నేర్పి,గమ్యానికి బాటలు వేసే మహ నీయులు ఉపాధ్యాయులని, ప్రతి ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి తత్వవేత్తగా, మొదటి ఉపరాష్ట్రపతిగా రెండవ రాష్ట్రపతిగా, రాజకీయవేత్తగా ఎన్నో సేవలు అందించారని ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని ఆయన మేధాశక్తికి మహాత్మా గాంధీ సైతం నేను అర్జునుడిని అని రాధాకృష్ణన్ కృష్ణుడని చెప్పేవారట కాబట్టి విద్యారంగంలో విశేషణ పాత్ర వహించి భావితరానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రతి రంగంలో అభివృద్ధి చెంది విజయాలు పొందేలా చేయగల గొప్ప అవకాశం ఉపాధ్యాయులకు దక్కిందని ఈ సదవకాశాన్ని వినియోగించి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు నవ,సమ సమాజ నిర్మాణంలో తనదైన పాత్ర పోషించాలని, గురువులు చెప్పే ప్రతి ఒక మాట తూచా తప్పకుండా పాటించాలని అది కేవలం విద్యార్థుల విజయ బంగారు భవితకు నాంది అని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే స్వప్న,పద్మ,జి స్వప్న, అర్చన, కవిత, జగదీశ్వరి, దీప, లావణ్య, ఉషారాణి, తేజశ్రీ,సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు..

# మట్టి వినాయకుడికి ఘనమైన పూజలు





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 04 : చౌటుప్పల్ పట్టణంలోని విద్యానగర్ లో రాణి రుద్రమదేవి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడికి ఘనంగా నవరాత్రి పూజలు నిర్వహిస్తున్నారు. లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ గురువారం రోజున మట్టి వినాయకుడికి ప్రత్యేక "హోమం" నిర్వహించారు. మహిళలు సామూహికంగా విఘ్నేశ్వరుడికి "కుంకుమార్చన" చేశారు. భ్రమరాంబిక భజన మండలి మహిళా కళాకారులచే ఆధ్యాత్మిక భక్తి కీర్తనలతో గణేశుడి ఎదుట భజనలు చేశారు. భక్తులకు పంచభక్ష్య పరమాన్నాలతో తయారుచేసిన ప్రసాదాన్ని పంపిణీ చేశారు.రాణి రుద్రమ వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు పోలోజు శ్రీలత, ఉత్సవ కమిటీ సభ్యులు చోల్లేటి పద్మ, పుట్టా రమణ, కొత్తగొల్ల అరుణ, బొజ్జ రజని, సంగం ప్రశాంతి, చందక దేవి, వీర గంటి మేఘన, వినుకొండ సరిత, విశ్వనాథుల అలివేలు, పోలోజు వాణి, వాణి, అవ్వరు రామేశ్వరి, నీరజ, ఉమా, సంధ్య, శమంతకమణి, పోలోజు జయ, దేవరకొండ అరుణ, వాణిశ్రీ, జ్యోతి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకుడి ఎదుట నిర్వహించిన హోమం, కుమార్చనలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, కార్యదర్శి డాక్టర్ ఉజ్జిని మంజుల, మాజీ ఉపసర్పంచి పాక పద్మ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.



# దిపో జ్యోతి: పరం బ్రహ్మ, దీప: సర్వతమో పహా: దీపేన సాధ్యతే సర్వం సందయదీప్ నమోస్తుతి...

## గోశిక సుమతి కరుణాకర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతి నిది సెప్టెంబర్ 04 : గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని చౌటుప్పల్ కాంప్లెక్స్ నందు గత పది సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సహస్ర దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోశిక సుమతి మాట్లాడుతూ దీపారాధన అంటే దిక్పాలకులతో పావనం చేసి స్వాగతం పలుకుతూ,ధనం, ధాన్యం,దోషాలు లేకుండా,నరగోష ,లేకుండా ఆ భగవంతుడిని, దీపారాధనతో మన వ్యాపార కుటుంబం లో అష్ట ఐశ్వర్యాలు కలగాలని, దేశం లోని ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థన అని అన్నారు. దిపో జ్యోతి: పరం బ్రహ్మ, దీప: సర్వతమో పహా: దీపేన సాధ్యతే సర్వం సందయదీప్ నమోస్తుతి, అని అన్నారు. దీప కాంతి అంధకారాన్ని ప్రాలదోలుతుందని, దీపం అంటే భగవంతుడితో సమానమని అన్నారు. అనంతరం మహిళా భక్తుల చేత మహా నైవేద్యం ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ కాంప్లెక్స్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బద్దం లింగారెడ్డి,మస్రం యాదగిరి, గోలి యాదగిరి, విష్ణు, మల్లేష్,గోశిక పాండు,గోశిక స్వామి,లక్ష్మయ్య,సత్యనారాయణ,జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలు కాపాడేందుకు 10 లక్షల రూపాయలతో సీసీ కెమెరాల ఏర్పాటు

మిర్యాలగూడ , సెప్టెంబర్ 4:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, శరత్ చంద్ర పవార్, జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మిర్యాలగూడ వ్యాపారులు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు 10 లక్షల రూపాయల చెక్కును కలెక్టర్ గారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ లో శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకరించిన వ్యాపారవేత్తలకు పోలీస్ శాఖ తరుపున అభినందనలు తెలిపారు. పట్టణంలో పలు ప్రధాన కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పడికప్పుడు పర్యవేక్షిస్తుంటామన్నారు. ఎవరైనా అసంఘిక కార్యకలాపాలు చేసిన, ఎలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, ఒన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు సోమనర్సయ్య, నాగభూషణరావు, పిఎన్డి ప్రసాద్, ఎస్ఐలు బి. రాంబాబు, అమీన్, ఎఎస్ఐ చంద్రయ్య, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి శ్రీనివాస్, పాతూరి శరత్, పోలీస్ పాల్గొన్నారు.



# విజయపురి కాలనీలో గణనాథుని దర్శించుకున్న లాలాగూడ సిఐ రఘుబాబు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ సెప్టెంబర్ 4 ...గణేష్ ఉత్సవాల సందర్భంగా తార్నాక విజయపురి కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద స్వస్తిక్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమర్జనం కార్యక్రమానికి ముఖ్య అతిధి గా లాలాగూడ ఇన్స్పెక్టర్ రఘుబాబు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాదాస్ శరన్ కట్ట, శివ, ప్రణయ్, హేమంత్, చందు, స్వస్తిక్ పాల్గొన్నారు.

# గన్నవరం: ఎయిరిండియా విమానానికి తప్పిన ప్రమాదం

కృష్ణా: గన్నవరం విమానాశ్రయంలో పైలెట్ అప్రమత్తతతో ఎయిరిండియా విమానానికి ప్రమాదం తప్పింది. విమానం టేకాఫ్ సమయంలో ఇంజిన్‌లోకి పక్షి దూసుకెళ్లింది. దీంతో విమానాన్ని వెంటనే పైలెట్ ఆప్రాన్(పార్కింగ్ ఏరియా లాంటిది)పైకి తరలించి నిలిపివేశారు. గురువారం ఉదయం 8.25గం. ప్రాంతంలో గన్నవరం నుంచి బెంగళూరుకు ఎయిరిండియా విమానం వెళ్లాల్సి ఉంది. అయితే విమానం టేకాఫ్ సమయంలో పక్షి ఇంజిన్‌లోకి దూరడాన్ని పైలెట్ గమనించి వెంటే నిలిపివేశారు. ఘటన సమయంలో విమానంలో 90 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.

